teluguislam.net



# తలాఖ్ (ఇచ్చే) పద్ధతి

**91వ అంశం : బహిష్టు స్థితి నుంచి పరిశుద్ధతను పొందిన మీదట ఒక తలాఖ్ (మాత్రమే) ఇవ్వాలి.**

**92వ అంశం : తలాఖ్ ఇవ్వదలచిన పరిశుద్ధ స్థితిలో భార్యతో సమాగమం జరపకూడదు.**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) అంటున్నారు: "తలాఖె మస్నూన (సంప్రదాయ బద్ధమైన విడాకులు) ఇచ్చే విధానమేమిటంటే, మనిషి పరిశుద్ధావస్థలో (భార్యతో) రతిక్రీడలో పాల్గొనకూడదు." (ఇబ్నుమాజ 2020.సహీహ్ హదీసు)[1]

**93వ అంశం : తలాఖె రజ్యీ ఇచ్చినప్పుడు- ఇద్దత్‌లో భార్యను తన నివాస గృహంలోనే ఉంచాలి.**

**94వ అంశం : తలాఖె రజ్యీ ఇచ్చిన పక్షంలో- ఇద్దత్ కాలంలో భార్య పోషణా భారం భర్తపైనే ఉంటుంది.**

వివరణ: 138, 139 అంశాల క్రిందనున్న ఖుర్‌ఆన్ వచనాన్ని చూడండి.

**95వ అంశం : ఒకే సమయంలో ఒక తలాఖ్ మాత్రమే ఇవ్వాలి.**

**96వ అంశం : తలాఖ్ గడువు (మూడు రుతువుల కాలం) ముగియగానే భార్యాభర్తల మధ్య శాశ్వత వేర్పాటు జరిగిపోతుంది.**

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి) తెలిపారు: సంప్రదాయ బద్ధమైన విడాకులు ఏవంటే; భర్త తన భార్యకు ప్రతి పరిశుద్ధావస్థలో ఒక తలాఖ్ (విడాకు) మాత్రమే ఇవ్వాలి. ఆ స్త్రీ మూడవసారి పరిశుద్ధతను పొందిన తరువాత ఆమెకు (మూడవ) తలాఖ్ ఇవ్వాలి. ఆ తరువాత ఆమె బహిష్టు కాగానే ఆమె గడువు (ఇద్దత్ కాలం) సమాప్తమవుతుంది. (ఇబ్నుమాజ 2021, సహీహ్).[2]

---

*1. సహీహ్ సునన్ ఇబ్నుమాజ లిల్ అల్‌బానీ, మొదటిభాగం-హ.నెం.1640*

*2. సహీహ్ సునన్ ఇబ్నుమాజ లిల్ అల్‌బానీ, మొదటిభాగం- హ.నెం.1642*